


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 238 | ది. 27-11-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష

● కాలరాయాలని చూస్తే ఓటుతో గుణపాఠం ● అంబేద్కర్ ఆశాయాలు నెరవేరుద్దాం - సమానత్వం సాధిద్దాం ● వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి తెలుగువారిదే అగ్రపథం ● ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం - రాజ్యాంగాన్ని పూజిస్తాం ● మా ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో స్వేచ్ఛాస్వాతంత్ర్యం ● రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 26 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని, మన రాజ్యాంగం ఎంతో ధృడమైనదని.. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునర్జీవం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గంతోనే సాధ్యమవుతోందని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడచుకోవాల్సి ఉందన్నారు. భారత రాజ్యంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.






**అతి గొప్ప రాజ్యాంగం మనది :** ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ వంటి 11 మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని సియం ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**భవిష్యత్ సవాళ్లకు తగ్గట్టుగా రాజ్యాంగ రచన :** భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే ఊహించి అందుకనుగుణ ంగా తీసుకోవాల్సిన అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ముఖ్యంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ పేర్కొన్నట్టు రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే వ్యక్తులు చెడ్డవారైతే దానివల్ల సమాజానికి చెడే జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక హక్కుల్ని సైతం గతంలో ఎలా కాలరాశారో మనం చూశామని గడిచిన ఐదేళ్ళ పాలనే ఇందుకు నిదర్శనమని సియం పేర్కొన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం కూడా రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తెలిపారు.

**విధ్వంసం నుంచి విముక్తి :** రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి తప్ప వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు వినియోగించకూడదని అన్నారు. గత ఐదేళ్లలో వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని, ఆన్లైన్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన జీవోలను రహస్యంగా ఉంచారని మరలా మన ప్రభుత్వం పారదర్శకంగా అన్ని జీఓలను ఆన్లైన్లో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని సియం చెప్పారు.

**వందేళ్ల వేడుకల్లో తెలుగువారిదే మొదటి స్థానం :** 2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర (Wealth, Health, Happy) రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు.

# కుల గణన @ సామాజిక న్యాయం 3.0

● ఎంత జనాభాకు అంత భాగస్వామ్యం
● తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల సర్వే 92 శాతం పూర్తి
● సంవిధాన్ రక్షక్ అభియాన్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**ఢిల్లీ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా కుల గణన అనేది కాంగ్రెస్ ఆధ్వర్యంలో సాధించే సామాజిక న్యాయం మూడో ఉద్యమమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రథమ ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ నుంచి ఇందిరా గాంధీ వరకు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, బ్యాంకుల జాతీయీకరణ వంటి కార్యక్రమాలతో సామాజిక న్యాయం మొదటి దశ సాధిస్తే... రాజీవ్ గాంధీ హయాంలో 18 ఏళ్లకే ఓటు హక్కు.. మండల్ కమిషన్ నివేదిక వంటి కార్యక్రమాలతో సామాజిక న్యాయం ఏ 2.0 పూర్తయిందని.. ఇప్పుడు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీల ఆధ్వర్యంలో కుల గణనకు సామాజిక న్యాయంఏ 3.0 ప్రారంభమైందన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ మహా యుద్ధం ప్రకటించారని... ఆయన బాటలో నడుస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సామాజిక, ఆర్థిక, కుల సర్వే మొదలుపెట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సర్వే 92 శాతం పూర్తయిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ తలకటొరా స్టేడియంలో మంగళవారం నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణలో కుల సర్వే పూర్తి కాగానే తాము సామాజిక న్యాయం మూడో మహా యుద్ధాన్ని ముందుకు తీసుకెళతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జితని భాగి దారి.. ఉతని హిస్సే దారి.. కచ్చితంగా అమలు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పదేళ్లుగా దేశంలో రాజ్యాంగం ప్రమాదం లో ఉందని, రాజ్యాంగ రక్షణకు రాహుల్ గాంధీ దేశ వ్యాప్త ఉద్యమం చేపట్టారన్నారు. రాహుల్ చేపట్టిన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములైనందునే మోదీ 400 వందల సీట్లు అడిగితే ప్రజలు కేవలం 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం అన్నారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో మోదీని ప్రజలు ఓడిస్తున్నారని.. వయనాడ్, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహారాష్ట్రలో బీజేపీ కూటమి గెలిస్తే, ఝార?ండ్‌లో కాంగ్రెస్ కూటమి గెలిచిందన్నారు.

# 2021 తర్వాత ఆగిపోయిన నిధులను పునరుద్ధరించండి

● మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి రాష్ట్రం సిద్ధంగా ఉంది ● కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రతన్ సింగ్ కి విజ్ఞప్తి చేసిన ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

**ఢిల్లీ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** పంచాయతీరాజ్ వ్యవస్థను సమ్మిళతం చేసి ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చేందుకు ప్రతిపాదించిన రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్‌ఏ) ప్రోగ్రాం కింద ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుంచి అందాల్సిన నిధులు 2021 నుంచి కొన్ని కారణాలరీత్యా అందలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రతన్ సింగ్ ని కలసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వం-సగా కేంద్ర మంత్రులతో భేటీ అయిన పవన్ కళ్యాణ్ మంగళవారం రాజీవ్ రతన్ సింగ్ తో భేటీ అయి, పంచాయతీరాజ్ నిధులు, కేంద్ర ప్రోత్సాహకం, సహకారంతోపాటు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి ముందు ఉంచారు. పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు అవసరమైన భవనాల నిర్మాణం, సిబ్బందికి శిక్షణ, సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ యోజన పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ రూ.215.8 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అయితే ఈ పథకం



కింద 2021 సంవత్సరం తర్వాత రాష్ట్రానికి నిధుల విడుదల పూర్తిగా ఆగిపోయింది. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి 40 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి, బ్యాక్ లాగ్ నిధులకు సంబంధించిన మ్యాచింగ్ గ్రాంటు రూ.42.26 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ప్రతిపాదించిన నిధుల్లో మొదటి విడతగా రూ.107.90 కోట్లను వెంటనే విడుదల చేయండి. 3 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ, రెండు డీపీఆర్సీ భవనాల నిర్మాణం, 200 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, 500 మారుమూల గ్రామ పంచాయతీలకు కంప్యూటర్ల ఏర్పాటు అవసరం ఉంది. వాటికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయి. అలాగే రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఏపీఎస్ఐఆర్డీపీఆర్)కి శాశ్వత భవనం లేదు. దీని నిర్మాణ నిమిత్తం రూ.20 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**కేంద్రానికి కృతజ్ఞతలు..** 15వ ఆర్థిక సంఘం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతున్న కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సెప్టెంబరులో మొదటి విడత నిధులుగా రూ.998.74 కోట్లు విడుదల చేయడం సంతోషకరం. రెండో విడత నిధుల కోసం రూ.1052.46 కోట్లను ప్రతిపాదించడం జరిగింది. అలాగే గతంలో వివిధ కారణాలరీత్యా పెండింగ్ లో ఉండిపోయిన రూ.63.73 కోట్ల నిధులను కూడా రెండో విడత నిధులతో విడుదల చేయాలని కోరారు.

# మోగులూరి ఎలీషాకు సత్కారం

● రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభలో సేవలకు ప్రశంస

**ఇబ్రహీంపట్నం,నవంబర్ 26 (వార్తాప్రభ) :** భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ విజయవాడ గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషా మాట్లాడుతూ న్యాయ శాస్త్ర , అర్థశాస్త్ర పండితుడు భారత సామాజిక నాయకుడు,బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల రాజ్యాంగాలన్నిటిని అవపోషణ చేసుకొని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాజ్యాంగం పూర్తి చేసి 1949 లో నవంబర్ 26 న ఆమోదించబడి, 1950 జనవరి 26 అమలులోకి వచ్చిందని తెలిపారు. దేశంలో పౌరులందరికీ కుల, మత ప్రాంతీయ, బేధము లేకుండా పేద, ధనిక బేధం లేకుండా అందరికీ సమన్యాయం కల్పించే హక్కును ప్రసాదించిన రాజ్యాంగం ఆమోదించిన రోజు విజయవాడలో జరుపుకోవడం సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ నాయకులు ఉమద్ సింగ్ గౌతమ్, అశోక్ సాగర్ , పాల్ సింగ్, రాజకుమార్ గౌతమ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సౌత్ ఇండియా నేషనల్ సెక్రటరీ మేకల విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా నాయకురాలు వసంత, రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా సేవలను గుర్తించి సమతా సైనిక్ దళ్ జాతీయ నాయకులు శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు.



# రూ. 10 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో నూతన టెక్స్ టైల్ పాలసీ

**గార్మెంట్ ఫ్యాక్టరీల ద్వారా మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధికల్పించడమే లక్ష్యంగా నూతన పాలసీ**

**అమరావతి,నవంబర్ 26 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్ టైల్ పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్ టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్ టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీని ద్వారా 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్ కు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. కొత్త పాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 2018-23 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించవచ్చని సిఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సిఎం అన్నారు.

# ఎల్ బి ఆర్ సి ఇ లో నేషనల్ కాంస్టిట్యూషన్ డే వేడుకలు



**మైలవరం,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(ఎల్ బి ఆర్ సి ఇ) లో నేషనల్ కంస్టిట్యూషన్ డే మరియు మత సామరస్యం కార్యక్రమ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె. అప్పారా వు బి. ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న ఇండియా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోందని, దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారని ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం (National Law Day) గా కూడా జరుపుకుంటారని ప్రిన్సిపాల్ అప్పారావు వెల్లడించారు.1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగా న్ని దత్తత (adoption) చేసుకుందని అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించిందన్నారు.ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్ లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిం దని తెలిపారు.ఈ నెల 19 నుండి 25 నవంబర్ వరకు జరిగే మత సామరస్యం వారమును అనుసరించి పేద మరియు అనాధపిల్లల సహాయార్థం కాలేజీ విద్యార్థిని,విద్యార్థులు సుమారు రూ.6000 లను దానం చేయటం జరిగిందని తెలియజేశారు.నేషనల్ కాన్స్టిట్యూషన్ డే పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాస రచనల పోటీలు నిర్వహించారు.పోటీలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ ,ద్వితీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి రమేష్ రెడ్డి , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి శివ హరి ప్రసాద్, స్ఫూర్తి క్లబ్ కోఆర్డినేటర్ బి శ్రీనివాస రెడ్డి , ఎన్ సి సి కోఆర్డినేటర్ ప్రణీత పాల్గొన్నారు.

# అయ్యప్పను కీర్తిస్తూ మహా పడిపూజ

● పూజలో పాల్గొన్న భాజపా పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.

**కూకట్‌పల్లి,నవంబర్ 26 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపయ్య నగర్ లో శ్రీ చింతల అక్షిత్ మణికంఠ గురుస్వామి,రాంబాబు, నాగ తేజ, రామతేజ, నాగరాజు, నర్సింగరావు స్వామి ఆధ్వర్యంలో 18వ పడి మెట్టు అయ్యప్ప మహాపడి పూజ వైభవ్వేతంగా జరిగింది. స్వాముల శరణుఘోషల మధ్య భజనలు కీర్తనలు పడుతూ పడి పూజ చేశారు. శ్రీ అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని అన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కేశవ పంతులు, భజన గంగపుత్ర నర్సింగ్ రావు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు,దామోదర్ రావు, వడ్డేపల్లి రంగారావు,రామకృష్ణ గౌడ్,పాండు రావు, జర్నలిస్టులు పరమేష్,నాగరాజ్ యాదవ్, స్థానికులు నాగేశ్వరరావు, శ్రీనివాసులు,అల్లు భగవాన్, ప్రభాకర్,గోపి చారి,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# వృందావన్ యూకే ఆధ్వర్యంలో లండన్‌లో "యాదవ సదర్" ఉత్సవం విజయవంతం





**విజయవాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** లండన్‌లో నవంబర్ 23న 2024 వృందావన్‌యూకే ఆధ్వర్యంలో రెండో యాదవ్ సదర్ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో యునైటెడ్ కింగ్‌డమ్‌లో నివసిస్తున్న యాదవ్ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశాయి.ఉత్సవంలో యాదవ ప్రముఖులు ధర్మేందర్ యాదవ్(పార్లమెంట్ సభ్యులు, ఉత్తర్ ప్రదేశ్), జంగా కృష్ణమూర్తి (టి.టి.డి.బోర్డు సభ్యులు),ప్రో.సూరజ్ యాదవ్ మండల్ (బీహార్), ప్రొఫెసర్ ఓం శంకర్ (వారణాసి), సందీప్ యాదవ్ (ఢిల్లీ), కృష్ణ కాంత్ (వారణాసి), లడ్డూ యాదవ్ (తెలంగాణ) లు తమ సందేశాలను పంపించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సందేశాలు వేడుకకు కొత్త శక్తి నిచ్చాయి.ఈ కార్యక్రమ విజయానికి ప్రధానంగా కమిటీ సభ్యులైన పాతల భాను ప్రకాష్ యాదవ్, బత్తుల వీరా యాదవ్, సత్య ప్రసాద్ యాదవ్, సత్య యాదవ్, రఘు యాదవ్, బసవయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, నరేశ్ యాదవ్, వెంకట యాదవ్, దినేష్ యాదవ్, మరియు సుజాత యాదవ్ ల కృషి ప్రధానంగా నిలిచింది. వారి అంకితభావం ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా మార్చింది. ఈ వేడుకలో ప్రసంగించిన ప్రసిద్ధులు తమ సందేశాలను విదేశాలలోని (అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా) యాదవ్ గ్రూప్ లలో చేరవేయడం విశేషంగా నిలిచింది. సామాజిక అభివృద్ధి, విద్యకు ప్రాధాన్యత, మరియు గ్లోబల్ యాదవ్ సమన్వయం వంటి అంశాలు ఈ ఉత్సవంలో హైలైట్ అయ్యాయి. వృందావన్ యూకే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుక యాదవ కుటుంబాలను మరింత సమీపానికి తీసుకురావడమే కాకుండా, వారి సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చింది.

## "గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం" - ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు:నవంబర్26( వార్త ప్రభ)**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయల తో అడ్డగూడూరు మండలం రేపాక (డి )గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి, మరియు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ భవనాలతో పాటు గ్రామీణ రోడ్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సురేష్, అడ్డగూడూరు మండల ప్రత్యేక అధికారి కృష్ణ, ఎంపీడీవో శంకరయ్య , తహసిల్దార్ శేషగిరిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చెడె చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి, వల్లంభట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సాగర్, కోటమర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరు సోమయ్య, డి రేపాక గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరశురాములు, మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసి లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు తర్ఫీదు విక్టరీ షోటోకాన్ కరాటే!!

- మెలకువల మాస్టర్ మైండ్ మాస్టర్ సురేష్
- రౌండ్ కిక్కులతో జాతీయస్థాయి పోటీలకు హర్షవర్ధన్ ఎంపిక



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రతిభకు తర్ఫీదు విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ అని కితాబునిస్తున్నారు రామగుండం కరాటే మాస్టర్లు. మెలకువల మాస్టర్ మైండ్ మాస్టర్ సురేష్ అని ప్రశంసిస్తున్నారు సీనియర్ కరాటే మాస్టర్లు. ఈనెల 23, 24 తేదీలలో ఎన్టిపిసిలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో షోటోకాన్ కరాటే అసోసియేషన్ స్టూడెంట్ సుద్దమల్ల హర్షవర్ధన్ జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రౌండ్ కిక్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హర్షవర్ధన్ గతంలో సైతం వివిధ స్థాయిలలో అర్హత సాధించి గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నట్లు ప్రకటనలో వివరాలు వెల్లడించారు కరాటే మాస్టర్ సురేష్. జాతీయ స్థాయిలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తగరపు శంకర్, ఎం.శ్రీనివాస్, శంకర్, చంద్రశేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతిలో రాజ్యాంగం కీలకం!!

- రాజ్యాంగం మార్గదర్శమే కాదు బాధ్యత కూడా
- 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా "ప్రభాత్ ఫేరీ"
- ఎన్టీపిసి ఆపరేషన్స్ అండ్ మెయిన్టెనెన్స్ జనరల్ మేనేజర్ ఏకే త్రిపాఠి





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** దేశ ప్రగతిలో రాజ్యాంగం కీలకం అని అన్నారు రామగుండం ఎన్టీపిసి ఆపరేషన్స్ అండ్ మెయిన్టెనెన్స్ జనరల్ మేనేజర్ ఏకే త్రిపాఠి. ఈ మేరకు మంగళవారం ఎన్టీపీసీలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా "ప్రభాత్ ఫేరీ" నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఉద్దేశించి జనరల్ మేనేజర్ త్రిపాఠి మాట్లాడారు. రాజ్యాంగం మార్గదర్శమే కాదు బాధ్యత కూడా అని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి జీవన హక్కును కల్పించినదని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో అతిశయోక్తి లేదని అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు, జనరల్ మేనేజర్లు, యూనియన్ అసోసియేషన్ల ప్రతినిధులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు!!

- భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికం
- పౌరులందరికీ రాజ్యాంగ అవగాహన ఎంతో అవసరం
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై.కిషన్ ఓజా



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు అని నినదించారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై.కిషన్ ఓజా. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు కళాశాల అధ్యాపక బృందం. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..... భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికం అని ప్రశంసించారు. పౌరులందరికీ రాజ్యాంగ అవగాహన ఎంతో అవసరం అని సూచించారు. భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేది రాజ్యాంగమేనని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ప్రతీ పాలకులు, అధికారులు, పౌరులు దేశభక్తి కలిగిన వారేనని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సుబ్బారావు, సాంబశివరావు, తిరుపతి, శారద, శ్రీదేవి, ఉషారాణి, రామకృష్ణ, సురేష్, దళిత హక్కుల పోరాట సమితి సభ్యులు దినేష్, జర్నలిస్ట్ సతీష్, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అనురాగ్ ప్రత్యేక పాఠశాల విద్యార్థుల విహార యాత్ర







**హైదరాబాద్, నవంబర్ 26: (వార్తాప్రభ ప్రతినిధి)** కాప్రా యెల్లారెడ్డి గూడ యందు కల "అనురాగ్" పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విహార యాత్ర లో భాగంగా ఉదయం 9.00 గ.లకు బస్సులో మరియు స్కూల్ బస్సులో బయలు దేరి కీసర లోని రామలింగేశ్వర క్షేత్రమునకు చేరుకొన్నారు. తదుపరి దేవాలయ యి ఓ అయిన శ్రీ సుధాకర్, మరియు శ్రీ రాజన్న సూపరింటెండెంట్ ల ప్రత్యేక అనుమతితో స్వామిని దర్శించు కొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. తదుపరి రెఫ్రెషమెంట్స్ లను తేసూకొన్నతరువాత పార్కు కు చేరుకొని విద్యార్థి, విద్యార్థినిలు అవుట్ డోర్ గేమ్స్ అయినటువంటి పాస్సింగ్ బాల్, ఫుట్ బాల్, త్రోయింగ్ బాల్, స్కిప్పింగ్, టెన్నికాయిట్ తదితర ఆటలతో ఎంతో ఉత్సాహంగా గడిపారు. మధాహ్నము 12.30 ని.లకు అందరు కలిసి సామూహికంగా వన భోజనాలు చేసారు. అనంతరం పార్కు లో అమర్చిన స్లయిడ్, మేరీ గో రౌండ్ మరియు స్వింగ్ ఆటలలో ఎంతో ఉల్లాసంగా పాల్గొన్నారు.డా.రామ్ మాట్లాడుతూ వచ్చిన సందర్శికులు పిల్లలతో సంతోషముగా బాగస్తులయి ప్రోత్సాహం చేస్తూ పాల్గొన్నారు . ఇటువంటి కార్యక్రమములవలన సమాజములో సాంగికరణకు దోహదపడగలవని తెలిపారు .శ్రీమతి బిందు ,డైరెక్టర్ తెలుపుతూ ఈ రోజు అనురాగ్ ప్రత్యేక పిల్లలందరూ సంతోషముగా తరగతిలోనే కాక అందరి మధ్యలో సమానముగా మేలిగే శిక్షణ కలిపించినందులకు టీచర్స్ ను స్లాగించారు . వారి కృషి ఎంతో గమనించ కలిగినిదని ఈ సందర్భముగా తెలిపారు . శ్రీమతి రమా, టీచర్ మరియు ఇతర టీచర్స్ అందరికి మిఠాయిలు స్నాక్స్ పంచిపెట్టారు .

# ఎస్, ఐ, మాలోత్ రమాదేవి ని ఘనంగా సన్మానించిన విలేకరులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26: (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,ఎస్,ఐ ని సన్మానించిన విలేకరులు మండల పోలీస్ స్టేషన్ నూతన ఏస్ ఐ గా బాధ్యతలు తీసుకున్న మాలోత్ రమాదేవి ని సుజాతనగర్ ప్రెస్ క్లబ్ 2024 ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూల కూజ జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యత రహితంగా మెలగాలని సామాజిక బాధ్యతగా పోలీస్ వారికి సహాయ పడాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చూసిన ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించిన వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజల శ్రేయస్సు కొరకే పోలీసులు, చట్టాలు పనిచేస్తున్నాయని ప్రజలు తెలుసుకోవాలన్నారు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు ప్రజలకు అధికారులకు మధ్యలో వారిదిగా ఉంటూ వారి సేవలను కొనసాగించాలని కొన్ని సందర్భాల్లో పత్రికలు టీవీలు ద్వారా ఎన్నో సంఘటనలు వెలుగులోకి తీసుకు రావడంలో వారి పాత్ర చాలా కీలకమైనదని సమాజానికి వీరు ఎంతగానో ఉపయోగపడుతున్నారని నిజాన్ని నిర్భయంగా బయట పెడుతూ ప్రజలకు అధికారులకు మధ్యన ఉంటూ ఆత్మవిశ్వాసంతో పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ, ఏస్,ఐ,కె రాఘవులు సుజాతనగర్ ప్రెస్ క్లబ్ 2024 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, మేర,మహేష్ కుమార్ ఉబ్బనపల్లి ప్రసాద్ దొంతుల భరత్ కుమార్ ఎస్.కె అజ్మత్ పాషా వంకాయలపాటి వెంకట్ చల్లగొండ్ల నరేష్ దండు వెంకటేష్ అలాగే పిడి ఉపాధ్యాయుడు చింతలపూడి యుగంధర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతీ ఒక్కరు రాజ్యాంగం చదవాలి

- బిఎస్పీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26: (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతీ ఒక్కరు రాజ్యాంగాన్ని చదవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.స్థానిక కొత్తగూడెం క్లబ్ నందు జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఈ దేశ మూలవాసులైన బహుజనులకు మానవ హక్కులు నిరాకరించబడి జంతువుల కంటే హీనంగా చూడబడుతూ అంటరానితనం అసమానత వేళ్ళూని ఉన్న సమయంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మార్పును కోరుతూ ఎన్నో హక్కులను సాధించడం వల్లనే ఈనాడు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ లైన బహుజనులకు మాత్రమే కాకుండా అగ్ర కులాలలోని పేదలకు,మహిళలకు కూడా హక్కులు కల్పించబడ్డాయని,ఉదాహరణకు విద్యా హక్కు,స్వేచ్ఛగా మాట్లాడే హక్కు,ఆస్తి హక్కు,ఓటు హక్కు,మతస్వేచ్ఛ వంటి ఎన్నో హక్కులు పొందుతున్నామని,26 నవంబర్1949 భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఘనమైన రోజు అని ప్రతీ భారతీయ పౌరుడు గర్వంగా నేటి రోజును భారత రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామ్యం,భారత రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.రాజ్యాంగేతర శక్తులు రాజ్యాంగం మీద విమర్శలు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని వారిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ వ్యక్తిపై ఉందని రాజ్యాంగాన్ని మన ప్రాణం కన్నా మిన్నగా కాపాడుకోవాలని,అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగాలని,రాజ్యాంగం తోనే సామాజిక సాధికారత సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్,జిల్లా కోశాధికారి పీక మల్లికార్జునరావు,కొత్తగూడెం,పినపాక అసెంబ్లీల అధ్యక్షులు నాగుల రవికుమార్,పినపాక అసెంబ్లీ అధ్యక్షుడు పడమటి సత్య వరప్రసాద్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి,నవంబర్ 26(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో బాలానగర్120 డివిజన్ పరిధిలోని బాలానగర్ ఎమ్మార్వో మండల కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాది రెడ్డి యుగంధర్ రెడ్డి,ఆర్ మధు గౌడ్, కృష్ణ, పులి శివ గౌడ్, ప్రసన్న కుమార్,మహేంద్ర,ఆకుల నరేందర్, హేమంత్, మలికార్జున్ యాదవ్, అస్లాం,పిళ్లై అరుణ్,అరుణ్ గౌడ్, ఐజాజ్ ,మరియు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## రాజ్యాంగం ద్వారానే జాతీయ ఐక్యత, సమగ్రత!!

**మనిషికి హృదయం ఎలాంటిదో దేశానికి రాజ్యాంగం అలాంటిది**

**ఆర్జీవన్ పర్యావరణం డీజీఎం ఆంజనేయ ప్రసాద్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)** రాజ్యాంగం ద్వారానే జాతీయ ఐక్యత, సమగ్రత సాధ్యపడుతుంది అని స్పష్టం చేశారు సింగరేణి రామగుండం రీజియన్ వన్ పర్యావరణం డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆంజనేయ ప్రసాద్. ఈ మేరకు మంగళవారం ఆర్జీవన్ జీఎం కార్యాలయంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్విరాన్మెంట్ డీజీఎం మాట్లాడారు. వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మనిషికి హృదయం ఎలాంటిదో దేశానికి రాజ్యాంగం అలాంటిది అని తెలిపారు. ఇంత గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పుకోవాలని అన్నారు. వేడుకలలో సింగరేణి అధికారులు రవీందర్ రెడ్డి, ధనలక్ష్మి భాయ్, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, కుమారస్వామి, ప్రభాకర్, రాజేష్, కర్ణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26: (వార్తాప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వేడుకలు కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న కేక్ కట్ చేసి ప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలో కాంగ్రెస్ గెలుపు కోసం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడిగా ప్రసాద్ రెడ్డి చేసిన కృషి అందరికి తెలిసిందేనని, అన్న రాముడి కోసం లక్ష్మణుడు ఎన్ని పనులు చేసాడో తెలియదు కానీ ప్రస్తుతం అన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట కోసం ప్రసాద్ రెడ్డి చేసిన, నిర్వహిస్తున్న గురుతర భాధ్యతలు జిల్లా వాసులకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కౌన్సిలర్ లు తలుగు అనిల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీను, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, బాల ప్రసాద్, సుందర్ రావు, క్లాసిక్ రమణ, రాము, హైమావతి, శాంతి, మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ గౌస్, జానీభాయ్, రామకృష్ణ,, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజలో ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 26 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్ పేట్ విలేజ్ లో శ్రీ గొళ్ళ కృష్ణ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి18 వ మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,అయ్యప్ప స్వాములు,మరియు భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్,ప్రసాద్, వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ మరియు అయప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్**

**జగిత్యాల, నవంబర్ 26 (వార్తాప్రభ):** జిల్లాలోని జై శెట్టి రాంవెల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం అయిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ యాకూబ్ పాషా ఎన్ ఎస్ వీ సర్జన్ గా పాల్గొని 36 మందికి పిల్లలు కాకుండా వేసెక్టమి ఆపరేషన్ (ఎన్ ఎస్ వి – కోత కుట్టు లేని) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఎడిటోరియల్

## ఏపీలో రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్... ఎవరికి ఛాన్స్?

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్యలు.. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యం లో తాజాగా రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది.అవును... ఆంధ్రప్రదేశ్ లోని వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ తో సహా నాలుగు రాజ్యసభ ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్) షెడ్యూల్ విడుదల చేసింది.ఇందులో భాగంగా... ఆంధ్రప్రదేశ్ కు మూడు, ఒడిశా, హర్యానా, బెంగాల్ రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ డిసెంబర్ 3న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 10ని నామినేషన్ల స్వీకరణకు తుది గడువుగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.ఇక డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరగనుండగా.. 13వ తేదీ వరకూ ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరగనుండగా.. అదే రోజు 5 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని ఈసీ తెలిపింది.కాగా... ఏపీ నుంచి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్యలు రాజీనామాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఏపీ నుంచి రాజ్యసభ్యులుగా ఎవరికి ఛాన్స్ ఇవ్వబోతున్నారనేది ఆసక్తిగా మారింది.మరోవైపు ఏపీలో ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం శూన్యంగా ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా పెద్దల సభలో పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. అయితే.. కూటమికి మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్న నేపథ్యంలో.. ఈ మూడు స్థానాలు వారికే దక్కే అవకాశం ఉంది.అయితే... ఈ మూడు స్థానాలు కూటమిలోని మూడు పార్టీలూ ఎలా పంచుకుంటాయనేది ఆసక్తిగా మారింది. వీటిలో మూడు పార్టీలూ చెరొకటి తీసుకుంటాయా.. లేక, వేరే రకంగా పంపకాలు జరగబోతున్నాయా అనేది వేచి చూడాలి!

## కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్లో ట్రాఫిక్ జామ్ సమస్యకు పరిష్కారం

**డివైడర్ కొంతమేరకు తొలిగింపు,రోడ్డు చదును పనులు పూర్తి**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనితమ్మిన పోతరాజు రోడ్డు నుండి గణపతి రావు రోడ్డుకు వెళ్ళు మార్గంలో నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ట్రాఫిక్ తీవ్ర అంతరాయం సమస్యకు తగిన చర్యలు చేపట్టారు. కార్పొరేటర్లు మహదేవు అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ప్రత్యేక చొరవతో డివైడర్ కొంత మేరకు తొలిగించారు. ఆ ప్రాంతంలో రోడ్డు చదును చర్యలు పూర్తి చేశారు. ఇప్పుడు నెహ్రూబొమ్మ సెంటర్ మలుపు వద్ద ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా యుద్ధ ప్రాతిపదికన వేగ నిరోధకాలు మంగళవారం వేయించడం జరిగింది. ఈ పనులను కార్పొరేటర్లు మహదేవు అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్, ఏ ఈ శ్రీనివాస్, స్థానిక కూటమి నాయకులు పనులను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరగా పనులు పూర్తిచేసేలా చూడాలని కాంట్రాక్టర్కు తెలియజేశారు.



## ఓ మనిషీ?



ఎక్కడ?నీబంధుగణం!?
ఎక్కడ నీ రక్తసంబంధం!?
ఎక్కడ నీ ఆత్మీయబృందం!?
ఎక్కడ నీ కులం!?
ఎక్కడ!?
పట్టు వస్త్రాలు పరుల పాలు
పట్టు పరుపులు చాకలి పాలు
ఆస్తి,పాస్తులు బిడ్డల పాలు
విగ్రవీగిన దేహం మట్టిపాలు
మరి నీవేంటి!?
గుక్కెడు తులసి జలం
నోట్లో గుప్పెడు బియ్యం
తలపై రూపాయి నాణెం
ఒంటిపై తెల్లని వస్త్రం
ఇవి కూడా బూడిద పాలే
వీటి కోసమా...!?
పగలు ప్రతీకరాలు
మోసపు జీవితాలు
నాటకపు బ్రతుకులు
కుళ్ళు కుతంత్రాలు
నయవంచనలు
నమ్మకద్రోహాలుజి
నీతోవచ్చేది ఎవరు వచ్చేదేంటి!?
భార్య ఇంటి గుమ్మం వరకు
బిడ్డలు కట్టె కాలే వరకు
బంధువులు స్మశానం వరకు
కానీ నీ మంచితనం నీవు అస్త
మించినా"ఉదయించే సూర్యు
ని"లా రోజు ప్రకాశిస్తుంది
నీబ్రతుకు ఎలా ఉండాలంటే
నీ పేరు చెప్తే జనం చెయ్యెత్తి
మొక్కాలి
నీ మరణం ఎలా ఉండాలంటే
దేహం కాలిబూడిదైనా
నలుగురు గొప్పగా చెప్పుకునేలా
.ఉండాలి జీవితం
నీ చివరి మజిలీలో స్మశానం
కూడా కన్నీరు పెట్టాలి!
అలా బ్రతకాలి ఓ మనిషీ!!

# సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించటమే టిడిపి లక్ష్యం

- విజయవాడఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- సంవిధాన్ సదన్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విజయవాడ ఎంపి





**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళు పూర్తయిన సందర్భంగా మంగళవారం సంవిధాన్ సదన్ (పాత పార్లమెంట్ ) ప్రాంగణంలోని సెంట్రల్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ ఢిఫెన్స్ ఛైర్ పర్సన్ రాధమోహన్ సింగ్ తో పాటు టిడిపి సహచర ఎంపీలతో కలిసి పాల్గొనటం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తో సహా లోక్ సభ రాజ్యసభ సభ్యులంతా పాల్గొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనటం ఎంతో ఆనందంగా, గర్వంగా వుందని ఎంపి కేశినేని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలకి భారత రాజ్యాంగం దిక్సూచి గా నిలబడిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

# రాష్ట్ర, నగర ప్రజలకు 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు.



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టినగర్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారం పూలమాలలు వేసిన వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సమానత్వం సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా భారతదేశంలో ప్రతి ఒక్కరికి లభించాయని ప్రతి మనిషికి ఒకే రకమైన విలువ రాజ్యాంగం ద్వారా లభించిందని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే మేటీదని కొనియాడుతూ రాజకీయాలను మతం నుంచి వేరుచేసి చూడాలని ఈ చైతన్యాన్ని ప్రతి ఒక్కరు సాధించాలన్నారు. వాయిస్ ఆఫ్ మాల మహానాడు అధ్యక్షులు శ్యామ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చాలా గొప్పదని దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే కలిగాయని భారత రాజ్యాంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన ప్రతి ఒక్కరిని కొనియాడుతూ వారి యొక్క సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ మాల మహానాడు అధ్యక్షులు శ్యాం , గంగాధర్ , వెన్న శివశంకర్, రాము గుప్తా, యమ్ హనుమాన్, షేక్ షాహినా, పైలా పవన్, సాబ్ంకర్ నరేష్, సీరం శీను బాబు, బందేచోడ్ శ్రీనివాస్, సాంబ, నూకరాజు, మహేష్, భాస్కర్ తోపాటుబుదాల శ్రీనివాస్,బంక విజయలక్ష్మి, బంక శివ, సీరం వెంకటరావు, వసంత్ మరియు సరళ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ ఉపాధి హామీ పనులు వేగవంతం చెయ్యాలి- జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం నవంబర్ 26: (వార్తాప్రభ ప్రతినిధి)**పంచాయతీరాజ్, ఉపాధి హామీ, జలజీవన్ మిషన్, అంగనవాడి టాయిలెట్స్ పనులు వేగవంతం చేయాలని, పనుల నాణ్యత పట్ల రాజీ పడవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ మీకోసం హాల్లో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు నియోజకవర్గ, మండల వారి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్, ఉపాధి హామీ, సి ఎస్ ఆర్ పథకాల క్రింద చేపట్టే పనులకు నిధుల కొరత లేదన్నారు. గత వారానికి జరిగిన పనుల పురోగతి కలెక్టర్ సమీక్షిస్తూ నూరు శాతం గ్రౌండింగ్ జరగాలన్నారు ముఖ్యంగా పంచాయతీరాజ్ లో గుడివాడ, గన్నవరం సబ్ డివిజన్లలో పనుల పురోగతి ఆశాజనకంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్ల గుంతలు పూడ్చే పనులు వేగవంతం చేయాలని కొత్త పనుల సాంక్షన్ పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. టెండర్ ప్రక్రియలో ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసి పనులు ప్రారంభించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చేపట్టిన అంగన్వాడీలలో టాయిలెట్ల నిర్మాణ పనులు గ్రౌండింగ్ ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు చేపట్టుటకు సిమ్మెంటు, ఇసుక సమస్య లేదని, గ్రావెల్ కొంత సమస్య ఉందని అధికారులు తెలుపగా కలెక్టర్ గ్రావెల్ సమస్య పరిష్కరిస్తామన్నారు. సి ఎస్ ఆర్ నిధులతో కృత్తివెన్నులో రెండు కమ్యూనిటీ హాల్ నిర్మాణం మొదలు పెట్టాలన్నారుసంక్షేమ హాస్టల్ ల మరమ్మత్ పనులు వేగవంతం చేయాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. కొత్తగా మంజూరైన పనులు మొదలు పెట్టుటకు వర్క్ ఆర్డర్స్ పెండింగ్ ఉండరాదని సూచించారు. వచ్చే వారానికి పనుల పురోగతి సాధించాలన్నారు. ఈ ఈ లు, డి ఈ లు, ఏఈలు సమన్వయంతో పనిచేయాలని, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. చేసిన పనులు కరెక్ట్ గా రికార్డు చేసి సకాలంలో బిల్స్ అప్లోడ్ చేసి, కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టిన పనులకు అప్పటివరకు పూర్తయిన పార్ట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లింపుల కోసం అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు చేసిన పనులన్నింటికీ బిల్స్ అప్లోడ్ కావాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు వేగంగా జరగాలి అన్నారు.సంక్రాంతిలోగా పనులన్ని పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఎస్.ఇ. రమణారావు, డ్వామా పిడి శివప్రసాద్, ఆర్ అండ్ బి ఈ లోకేష్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజ్, ఏపీఎస్ డబ్ల్యు ఐడిసి. ఈఈ రాయన్న, సిపిఓ గణేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్రు నయనాల మధ్య డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ అంతిమయాత్ర







**విజయవాడ పశ్చిమ, నవంబర్ 26:(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ద్వితీయ కుమారుడు డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ అంతిమయాత్ర వందలాది మంది బంధుమిత్రుల అశ్రు నయనాల మధ్య మంగళవారం జరిగింది. ఈనెల 24వ తేదీన డాక్టర్ రాజ్ కుమార్ మానసిక ఒత్తిడితో భవానిపురం లోని ఆయన స్వగృహంలో ఆత్మహత్య చేసుకున్నారు. ఎంబీబీఎస్ పూర్తి అయిన తరువాత ఎమ్మెస్ చదువుతున్న రాజ్ కుమార్ కు ప్రజల్లో మంచి పేరు ఉంది. ఇటీవలి బుడమేరు వరదల సందర్భంగా కూడా రాజ్ కుమార్ వరదనీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు మంచినీరు , ఆహార పదార్థాలను అందజేయడం జరిగింది. కాగా డాక్టర్ రాజ్ కుమార్ మృతి వార్త తెలిసిన వెంటనే వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు భవానిపురంలోని ఆకుల శ్రీనివాస్ స్వగృహానికి విచ్చేసి ఆయనకు తమ సానుభూతిని తెలియజేశారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు,దేవినేని అవినాష్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, గుంటూరు కార్పొరేషన్ మేయర్ కావాటిమనోహర్ నాయుడు, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ, టిడిపి నాయకులు గన్నే ప్రసాద్ (అన్నా), ప్రముఖ చిత్రకారుడు బొండా జగన్మోహనరావు, కార్పొరేటర్లు ఇర్ఫాన్ ,హర్షాద్, ఆంజనేయ రెడ్డి,మహదేవ్ అప్పాజీ రావు, మరుపిళ్ల రాజేష్, ఎన్డీఏ కూటమి నాయకులు మైలవరపు దుర్గారావు, అత్తలూరి పెద్దబాబు , వడ్లాని మాధవరావు, పొదిలి చంటిబాబు, అల్లం పూర్ణచంద్రరావు, ఖాదర్ ,తదితరులు ఆకుల శ్రీనివాస్ ను పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ,వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అయోధ్య రామి రెడ్డి,తదితరులు ఫోన్ ద్వారా ఆకుల శ్రీనివాస్ కు తమ సానుభూతిని తెలియజేసారు. రాజ్ కుమార్ అంత్యక్రియలు కృష్ణ లంకలోని స్వర్గపురిలో జరిగాయి.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ 75వ వజ్రోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 49వ డివిజన్ చిట్టినగర్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు. పల్లెపోవు ప్రసాద్. దాసరి ఏసు ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పల్లెపోగు ప్రసాద్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ రూపకర్త. ప్రపంచ మేధావి.భారతరత్న. దళిత పీడిత వర్గాల ఆశాజ్యోతి దళితుల జీవితాల్లో చదువులు అనే వెలుగులు నింపిన మహొన్నతమైన వ్యక్తి డాక్టర్ : బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు. 49 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు వెంకన్న. స్థానిక వెంకట్రావు ముల్లపాటి ప్రకాష్ ,చెట్ల నాగబాబు, గురు ప్రసాద్,సోమ రాము,చుక్కనరేష్. ఎం వెంకటేశ్వరరావు,సోమ మరియదాస్,డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లుంబిని విద్యాలయంలో రాజ్యాంగ ప్రతిజ్ఞ





**చేజర్ల నవంబరు 26 (వార్తాప్రభ)** చేజర్ల నందు 75 వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా 300 అడుగుల జాతీయ పతాక ర్యాలి చేయడం జరిగింది. వందేమాతరం అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణ మంతా మార్మోగి పోయింది. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రార్థన చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అందేద్కర్ గూర్చి ప్రసంగించడం జరిగింది. రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం విలువలను ప్రతి ఒక్కరం పాటించాలని సూచించారు.నేటితరం బాలలే రేపటి పౌరులు కాబట్టి రాజ్యాంగ విలువలను ప్రతి విద్యార్థి కాపాడాలని భారత రాజ్యాంగ విలువలను అందరం తెలుసుకోవాలని పేర్కొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**మచిలీపట్నం నవంబర్ 26: (వార్తాప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం కలెక్టరేట్లో మీకోసం మీటింగ్ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో భారత రాజ్యాంగ పీఠిక కలెక్టర్ చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలను గౌరవించడం, గుర్తించడం, రాజ్యాంగాన్ని ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 26న సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) గా జరుపుకుంటామని తెలిపారు. భారతదేశం ఒక సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా, రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి ప్రతి ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డ్వామా పిడి శివ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సి పి ఓ గణేష్ కృష్ణ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ శుభాకాంక్షలు



**విజయవాడ నవంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి.లక్ష్మీశా ఐ.ఏ.ఎస్ ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లాను ప్రగతిపథంలో నిలిపే క్రమంలో తమవంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికీ మార్గదర్శకం

## -వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికీ మార్గదర్శకమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో మంగళవారం 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు మల్లాది విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. రాజ్యాంగమనేది ఒక దిక్సూచి లాంటిదని.. కుల, మత, లింగ, ప్రాంత, భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. అన్ని దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వందేళ్ల ముందు చూపుతో ఓ బలమైన రాజ్యాంగాన్ని రూపొందించారని వెల్లడించారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ.. వ్యవస్థలను నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**రాష్ట్రంలో 'రాజ్యాంగ వ్యతిరేక పాలన' నడుస్తోంది** రాష్ట్రంలో గత 6 నెలలుగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా పాలన సాగిస్తూ.. పౌరుల కనీస హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని మల్లాది విష్ణు ఆరోపించారు. సంక్షేమ రాజ్యం నెలకొల్పుతామని మాయ మాటలు చెప్పి.. తీరా అధికారంలోకి వచ్చాక కక్షలు, ప్రతీకారాలతో ప్రజల హక్కులను హరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆర్టికల్ 19 కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛకు సైతం రక్షణ కరువైందన్నారు. ఇచ్చిన హామీలకు శాసనసభ సమావేశాలలో బడ్జెట్ కేటాయింపులు చేయవలసిందిపోయి.. సోషల్ మీడియా గొంతు నొక్కేవిధంగా కఠినమైన చట్టాలు రూపొందించడం సిగ్గుచేటన్నారు. ఇదేనా భారత రాజ్యాంగానికి మీరిచ్చే గౌరవమని సూటిగా ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రికి భద్రత కల్పించడంలో వైఫల్యం, ప్రతిపక్ష హోదాను ఇవ్వకపోవడం, సోషల్ మీడియా గొంతు నొక్కడం, ప్రశ్నించే పౌరులపై తప్పుడు కేసులు పెట్టడం.. ఇలా ప్రతి చోటా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని మల్లాది విష్ణు ఆరోపించారు. మరోవైపు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని చెప్పిన ప్రభుత్వం.. అంబేద్కర్ స్మృతివనంపైన మాత్రం ఎందుకంత ఈర్ష్య, ద్వేషమని మల్లాది విష్ణు ప్రశ్నించారు. కేవలం గత ప్రభుత్వంలో ప్రారంభమయిందనే ఒకే ఒక్క కారణంతో.. భారత రాజ్యాంగ నిర్మాతను గౌరవించుకోకుండా వివక్షతగా వ్యవహరించడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజలందరితో కలిసికట్టుగా ఎదుర్కొంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిందని, కానీ చంద్రబాబు ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందన్నారు. వైసీపీ కార్పొరేటర్ కుక్కల అనిత మాట్లాడుతూ.. రాజ్యాంగం పౌరులకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని పేర్కొన్నారు. కనుక భారత రాజ్యాంగం పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు అలంపూర్ విజయ్, యరగొర్ల శ్రీరాములు, కాళ్ల ఆదినారాయణ, కంభం కొండలరావు, మేడా రమేష్, అక్బర్, ఆర్.ఎస్.నాయుడు, నాగుల్ మీరా, శ్యామ్, తోపుల వరలక్ష్మి, పేరం త్రివేణిరెడ్డి, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కాచవరం పాఠశాలలో ఘనంగా 75 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం నవంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాచవరం లో 75 రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఉపాధ్యాయులు,పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం నాయకులతో మరియు విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞను చేయించారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేషధారణలో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, మహమ్మద్ ఇర్ఫాన్ పాష మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన, పవిత్రం గ్రంథం మన రాజ్యాంగమని,సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, వంటి విలువలకు పెద్ద పీట వేస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరించుకుంటూ 75 వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలిపారు.

## కార్పొరేషన్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంగళవారం ఉదయం జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ ఘనంగా నిర్వహించారు.జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, కార్పొరేషన్ శాఖధిపతులు మరియు సిబ్బందితో భారత రాజ్యాంగ ప్రవేశిక ను చదివించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగం తెలుసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో భారత రాజ్యాంగం గురించి చర్చించడమే కాకుండా భావితరాలకు కూడా అవగాహన కల్పించి, భారత రాజ్యాంగ పరిజ్ఞానం పెంచాలని అన్నారు.ఈ వేడుకలలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ ( ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, జి సామ్రాజ్యం, మేనేజర్ ఎ యు బి శర్మ, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ రజియా షబ్బీనా మరియు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్లకు మోటర్ సైకిల్ ఇచ్చి పేరెంట్స్ ప్రోత్సహించ వద్దు - సిఐ పి.వెంకటేశ్వర్లు

**జగ్గయ్యపేట నవంబర్ 26 (వార్తప్రభ)**పట్టణంలో యన్.టి.ఆర్ సర్కిల్ వద్ద వాహనాల ను సిఐ పి వెంకటేశ్వర్లు ట్రాఫిక్ సిబ్బంది తో కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేయగా వారిలో అధిక శాతం మైనర్లను గుర్తించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ పి వెంకటేశ్వర్లు మైనర్ల యొక్క తల్లిదండ్రుల యొక్క ఫోన్ నెంబర్లను తీసుకొని వారితో ఖరీదైన మోటర్ వాహనాలను మైనర్లకిచ్చి నడపటానికి ప్రోత్సహించ వద్దని, ప్రమాదవశాత్తు వారికి కాని,వారి వల్ల ఇతరులకు గాని ఏమైన జరిగితే వారి యొక్క బంగారు భవిష్యత్తు పాడౌతుందని,కాబట్టి ఇలాంటి పొరపాటు మరో మారు చేయవద్దని,పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులను ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ యస్.ఐ ఆర్ శ్రీనివాసరావు, టౌన్ యస్.ఐ జి రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్వేత విప్లవ పితామహులు దివంగత వర్గీస్ కురియన్ కు ఘన నివాళులు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్వేత విప్లవ పితామహులు డాక్టర్ వర్గీస్ కురియన్ 103 వ జయంతి వేడుకలను కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా సమితి ఆవరణ లోని కురియన్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కురియన్ జయంతి పురస్కరించుకొని కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని వెయ్యి కి పైగా సహకార సంఘములలో జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించటం జరుగుతుందని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భముగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కురియన్ ఆదర్శ సూత్రాలను తుచా తప్పకుండా పాటిస్తున్న సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలిపారు. దానికి అనుగుణముగా కృష్ణా మిల్క్ యూనియన్ పెంచిన పాలసేకరణ ధర మరియు బోనస్ తో కలిపి సమితి పాడి రైతులకు లీటరుకు 10% వెన్న గల పాలకు రూ 90.2 /- ను కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లించబోతుందని, ఇది దేశంలోనే పాడి రైతులకు చెల్లిస్తున్న అత్యధిక ధర అని, పాడి రైతులకు అత్యధిక ధర చెల్లించడం ద్వారా కృష్ణా మిల్క్ యూనియన్ తరపున ఘనమైన అంజలి ఘటించడం జరుగుతు0ది అని తెలిపారు.కురియన్ నిర్దేశాలకు అనుగుణముగా వినియోగదారుడి దగ్గర తీసుకున్న ప్రతి రూపాయి లో నేరుగా 80% కి పైబడి తిరిగి రైతులకు చెల్లిస్తున్న ఏకైక సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం మరియు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే కృష్ణా మిల్క్ యూనియన్ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భముగా సమితి సిబ్బందిని ఉద్దేశించి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన వరద విపత్తులలో సమితి సిబ్బంది చూపించిన నిబద్ధత, వారు చేసిన కృషి ఫలితంగా విపత్కర పరిస్థితులను సమితి సమర్థవంతంగా ఎదుర్కోగలిగిందని, కురియన్ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరు యూనియన్ అభివృద్ధికి తద్వారా లక్షా యాభై వేల పాడి రైతుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపీఎంపిఏ మైలవరం నియోజకవర్గ కమిటీ ఎన్నిక

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్
- నూతన కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే
- సమాజ శ్రేయస్సు కొరకు జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమన్న ఎమ్మెల్యే వసంత





**ఇబ్రహీంపట్నం నవంబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఏపీఎంపీఏ మైలవరం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం నాడు ఇబ్రహీంపట్నంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం నియోజకవర్గ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మరియు ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ పాల్గొన్నారు.నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకు జర్నలిస్టులు చేస్తున్న కృషి షి అభినందనీయం అన్నారు. విచ్చలవిడి సోషల్ మీడియా ఎక్కువైపోయి జర్నలిజం పక్కదారి పడుతుందని, ఏ వ్యవస్థ పని చేసిన పేదవారికి మంచి చేయటం లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.అనంతరం ఏపీ ఎం పి ఏ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా తరంగి మురళి,అధ్యక్షులుగా సోమవరపు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శిగా రాజబంటి క్రాంతి కుమార్, కోశాధికారిగా చాట్ల విజయకుమార్, ఉపాధ్యక్షులుగా పామర్తి సత్యనారాయణ, చల్లా రవీంద్ర,కార్యదర్శిగా షేక్ అరీఫ్, చాట్ల సుబ్బారావు, సహాయ కార్యదర్శులుగా షేక్ సల్మాన్, బొమ్మ గోపి, గౌరవ సలహాదారుగా మట్టా రవి కుమార్, కార్యవర్గ సభ్యులుగా షేక్ రహీం,రాంబాబు, వంశీ, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు,యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చైతన్య, జిల్లా అధ్యక్షులు విజయబాబు, ఉపాధ్యక్షులు హాఫీజ్ ఖాద్రీ , ఇతర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఘనంగా 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురునానక్ కాలనీలోని ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఆయన ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ 75వ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు డా.బి..ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం పరిపాలన అంశాలే కాకుండా, స్వేచ్ఛ సమానత్వం, హక్కులు, సామాజిక ఆర్థిక బేధాలు, వివక్షత లేకుండా ప్రజలందర్నీ ఒకే దేశంగా కలిపి ఉంచడంలో రాజ్యాంగం కీలకపాత్ర వహిస్తుందన్నారు. ప్రారంభంలో 395 ఆర్టికల్స్ తో, 8 షెడ్యూళ్లు, 22 భాగాలతో ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వకమైన రాజ్యాంగం 75 ఏళ్ల క్రితం ఆమోదం పొందగా, ప్రస్తుతం 484 ఆర్టికల్స్ తో 12షెడ్యూళ్లు, 25 భాగాలు రూపాంతరం చెంది అప్రతిహతంగా దేశాన్ని ఒకేతాటిపై నడిపిస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందేలా రాజ్యాంగాన్ని అమలు చేసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ కూడా నవ భారత నిర్మాత అంబేద్కర్ ఆశయాల మీద పార్టీ అనేక అంశాలను తీసుకుని నడుపుతుందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయ హక్కులు కల్పించే విషయంలో వారిని నాయకులగా చేయటంలో కానీ , మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలోను తెలుగుదేశం పార్టీ ముందు వుంటుందన్నారు. రాబోయే కాలంలో కూడా అంబేద్కర్ ఆశయాలను అమలు చేసి ప్రజలందరి అభివృద్ధి కోసం టిడిపి కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఈస్ట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దేవరపల్లి ఆంజనేయులు ,టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, కాకు మల్లిఖార్జున యాదవ్ , టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శికొట్టేటి హనుమంతురావు, అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్, , ఎస్సీ సెల్ విజయవాడ అర్బన్ మాజీ అధ్యక్షులు జి.వి. నరసింహారావు, టిడిపి నాయకులు దళితరత్న పరిశపోగు రాజేష్ , పామర్తి కిషోర్ బాబు ,అబీద్ హుస్సైన్ ,రాధకృష్ణ, జై భీమ్ ఆర్మీ నాయకులు గుడిసె నరేష్, కె.వి.నరసింహారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యానికి మూలస్తంభం భారత రాజ్యాంగం- జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు



**మచిలీపట్నం నవంబర్ 26: (వార్తాప్రభ ప్రతినిధి)** 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడిన నవంబర్ 26 వ తేదీని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మనం రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది.

భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఇది ప్రజల హక్కులను పరిరక్షించేందుకు, సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతత్వం వంటి మౌలిక విలువలను అమలులోకి తెచ్చేందుకు మార్గదర్శకంగా నిలుస్తోంది. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మానవ సమానత్వానికి, సామాజిక న్యాయానికి చేసిన కృషి అపారమైనది. రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయడం దాని విలువలను గౌరవించడం ప్రతి పౌరుని ముఖ్య బాధ్యత. మనం ఒక సమగ్ర సమాజాన్ని నిర్మించడానికి రాజ్యాంగంలోని మార్గదర్శకాలను అనుసరించాలి." అని పేర్కొన్నారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయములో అధికారులు మరియు సిబ్బందితో ఎస్పీ గారు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి పెంటాల వారి గూడెం సర్పంచ్ రాజీనామా-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**వత్సవాయి నవంబర్ 26 (వార్త ప్రభ)**మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పెంట్యాల వారి గూడెం గ్రామ సర్పంచ్ వడ్డేపరమయ్య జనసేన పార్టీకి మంగళవారం రాజీనామ చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ ( చిన్న ) ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా చిన్నా ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పరమయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని, ఆ కారణంతోనే జనసేన పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరానన్నారు. ఇకనుంచి ప్రజా సమస్యల పట్ల పార్టీ ఆధ్వర్యంలో నియోజవర్గ నాయకులతో కలిసి ప్రజా సమస్యల పట్లపోరాటం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలొ గ్రామ వైయస్ఆర్ పార్టీ నాయకులు పెంట్యాల నరసింహరావు, పరచగాని కరుణాకర్, బాలు రమేష్, తూనం ఉపేంద్ర, మండి రామారావు, మండి నాగరాజు, వడ్డే మరియు పొన్నం హరీష్ లు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాణ దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ సెంటర్ (నాలుగు స్తంభాల సెంటర్) విద్యార్థుల పురం లోని అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం గజమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ కన్వీనర్ మంటి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాట పటిమ గురించి రాజ్యాంగం రచించక ముందు పరిస్థితుల గురించి రాజ్యాంగం రచించిన తరువాత అన్నగారిన వర్గాల జీవితాల గురించి మాట్లాడారు. అనంతరం స్థానికులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ పితాకుమార్ , సెక్రటరీ సురేష్ , ఉపాధ్యక్షులు ఎల్ లాజర్ , ప్రచార కార్యదర్శి జక్కి రమేష్ , వనం బత్తిన ప్రవీణ్ , చలపతి, రోషి బాబు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు.

## భారత రాజ్యాంగం చాలా గొప్పది.. తహశీల్దారు శ్యాంసుందర్రాజు



**కలువాయి నవంబర్ 26 (వార్తప్రభ)** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండల తహసీల్దార్ ఆఫీస్ నందు మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ వారి మరియు భారత రాజ్యాంగ ప్రవేశికను సిబ్బందితో చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ శ్యామ్ సుందర్ రాజు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విలువలతో కూడిన రాజ్యాంగమని ప్రజాస్వామ్య దేశంలో ఈ రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజల పాలిట దేవుడిలా రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్ బోండా ఉమా కు టిఎన్టియుసి నేతల అభినందన



విజయవాడ సెంట్రల్, నవంబర్ 26 (వార్తాప్రభ) : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమ మహేశ్వరరావు ని కూటమి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ. విప్ గా నియమించిన సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం, టి ఎన్ టి యు సి యూనియన్ అధ్యక్షులు గరిమెళ్ల, సదాశివ వెంకట వరప్రసాదరావు (గరిమెళ్ల చిన్నా )ఆధ్వర్యంలో చిరు సత్కారం చేసి. అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టి ఎన్ టి యు సి నాయకులు, కరణం సుబ్రహ్మణ్యం, ముని అప్పలస్వామి, నీలం మధు, పాపిశెట్టి శివయ్య, గద్దల రాజేష్, దందూరి శ్రీను, ఎన్ అప్పలనాయుడు, బోని నాని,ఎన్ అశోక్, జయరాజు, వెంకటకృష్ణ,కరిమి క్రిష్ణ,చాకూరి బాలాజీ,హరిప్రసాద్,హరిప్రసాద్, కిషోర్, వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొని అభినందనలు తెలియచేసారు.

## ఉత్తమ సేవలను అందించడంలో ఎస్ బి ఐ ముందంజలో ఉంటుంది

- ఎలాంటి సెక్యూరిటీ లేకుండా రెండు కోట్ల వరకు సిద్ధ లోన్స్
- ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ వి నవీన్ బాబు



నందిగామ,నవంబర్ 26 (వార్తాప్రభ) : ఖాతాదారులకు ఉత్తమమైన సేవలను అందించడంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడు ముందంజలో ఉంటుందని రీజనల్ మేనేజర్ వి నవీన్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాల్ నందు నందిగామ మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎం వి నవీన్ బాబు మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు ద్వారా తమ ఖాతాదారులకు ముద్ర లోన్లు.. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా 10 లక్షల నుండి రెండు కోట్ల వరకు స్వయం సిద్దా లోన్లు,బిజినెస్ లోన్స్ పెన్షనర్స్ పెన్షన్ హౌసింగ్ లోన్లు కారులోన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సమావేశంలో ఏర్పాటు బ్యాంకింగ్ రంగంలో వచ్చిన మార్పులను వివరిస్తూ, అదేవిధంగా జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలను ఎలా ఎదుర్కోవాలో వివరంగా సమావేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ నందు వీడియోలు ద్వారా వివరించారు. మెయిన్ బ్రాంచ్ మేనేజర్ వై సి హెచ్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఎం ఆపరేషన్స్ మనోజ్ కుమార్, ఆర్ఎసిసి చీఫ్ మేనేజర్ డి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి రాము, పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు గుప్తా,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు కేతేపల్లి సత్యబాబు ఖాతాదారులు,తదితరులు పాల్గొన్నారు.

## సన్నకారు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించండి



నందిగామ,నవంబర్ 26 (వార్తాప్రభ) : గిట్టుబాటు ధరలు, బ్యాంకు రుణాలు సన్నకారు రైతులకు,కౌలు రైతులకు అందక ఆత్మహత్యల పరంపర నిత్యం జరుగుతుందని కౌలు రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన సిఐటియు నాయకులు సన్నకారు,కౌలు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆర్డిఓకు అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెనములు సైదులు, సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల్,ఏ కమల,రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్, చిరుమామిళ్ల హనుమంతరావు, వ్యవసాయ కార్మికుల సంఘ జిల్లా నాయకులు కృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి గోపి నాయక్, కర్రి వెంకటేశ్వరావు ,లాజరు ఎర్ర శీను, చెరుకుమల్లి పిచ్చయ్య, షేక్ లాల్ అహమ్మద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి క్షేత్రంలో అయ్యప్ప స్వామి వారి దివ్య పడిపూజ



పెడన,నవంబర్ 26 (వార్తాప్రభ) : పట్టణ శ్రీ వాసవి క్షేత్రములో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో శ్రీ హరిహర పుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి మహా దివ్య పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి వారికి 26 రకముల ద్రవ్య ములతో మహాభిషేకం, శ్రీ లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలను శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తి సాధ్యం నిర్వహించారు. రాత్రి శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా దివ్య పడిపూజ కార్యక్రమాన్ని గుగ్గిలం కన్నయ్య శాస్త్రి కేరళ పద్ధతిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం వాస్తవ్యులు చందు స్వామి వారి మిత్ర బృందం వారిచే ఏర్పాటుచేసిన శ్రీ అయ్యప్ప స్వామి భక్తి పాటల భజన కార్యక్రమం పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో కన్నులపండువగ జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమానికి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు భవానీలు భక్తులు పలువురు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన భిక్ష ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు జల్లూరి రాంబాబు చిలకల శ్రీనివాస్ గుప్తా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యవర్గ సభ్యులు మాటూరి వెంకటేశ్వరరావు తమ్మన రాజశేఖర్ కొల్లిపర పవన్ కుమార్ కారేపల్లి బంగారం జల్లూరి రవికాంత్ కృష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు చిలకల బాలాజీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితులకు శ్రీ తిరుపతమ్మ ఆలయం లో ఘన సత్కారం



పెనుగంచిప్రోలు,నవంబర్ 26 (వార్తాప్రభ) : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో మంగళవారం కార్తీక బహుళ ఏకాదశి మధ్యాహ్నం 3 గంటలకు చతుర్వేద విద్వత్ సభ నిర్వహించడం జరిగినది. ఈ సభలో వివిధ ప్రాంతాల నుంచి 4 వేదాలకు సంబంధించి 22 మంది వేద పండితులు వేద పఠనం గావించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారిభూపతి రాజు సత్యనాగ కిశోర్ కుమార్ మరియు చైర్మన్ జంగాల శ్రీనివాసరావు , ధర్మకర్తల మండల సభ్యులు పాల్గొని సభకు విచ్చేసిన వేద పండితులను ఘనంగా సత్కరించారు.

## వైసిపి ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**అంబేద్కర్ ఆశయ సాదనే లక్ష్యం ఉప్పాల రాము**



పెడన,నవంబర్ 26 (వార్తాప్రభ) : అంబేద్కర్ ఆశయ సాధనకు వైసిపి కట్టుబడి ఉందని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామంలోని జరుపుకున్నారు. తొలుత అంబేత్కర్ విగ్రహానికి రాముతో పాటు పలువురు నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కూడా అంబేద్కర్ ఆశయ సాధన కోసమే పని చేశారన్నారు ఇందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సమావేశ అనంతరం గౌతు లచ్చన్న వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వంగవీటి రంగా విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కటకం ప్రసాద్ మల్లిపూడి రాజబాబు గుడిసేవ వన్నెంరెడ్డి మహంకాళి రావు శ్రీనివాసరావు బందారు మల్లికార్జున రావు గరికపాటి రామానాయుడు బళ్ళసిరివెళ్ల జయేష్ గంగయ్య మాదాసు బాబురావు మేకా పర్థం పెదబాబు రవీంద్ర బాబు పామర్తి సాంబశివరావు వేముల రంగబాబు గరిక ముక్కు చంద్రబాబు కోడూరు శ్రీనివాసరావు దావు భైరవలింగం మెరుగుమాల వెంకటేశ్వరరావు మట్టా గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రమేయం లేకుండా ఉపాధ్యాయుల బదిలీలకు శాశ్వత చట్టం రూపకల్పన చేస్తున్న ప్రభుత్వం

- శాసన మండలి సభ్యుడు పరుచూరి అశోక్ బాబు



విజయవాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) : అవినీతికి ఆస్కారంలేని రాజకీయ ప్రమేయం లేకుండా ఉపాధ్యాయుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత చట్టం రూపొందిస్తున్నదని ఇది ఉపాధ్యాయ వర్గాలకు అత్యంత ప్రయోజనం కాగలదని శాసన మండలి సభ్యుడు అశోక్ బాబు అన్నారు. పేద వర్గాల వారి అభ్యున్నతికి ప్రభుత్వ విద్యా రంగం దోహదపడేలా ఉపాధ్యాయ సంఘాలు పనిచేయాలని పూర్వ ఏపీ జేఏసీ చైర్మన్ మరియు శాసన మండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు అన్నారు. రాష్ట్ర డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథి గా అశోక్ బాబు హాజరైనారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు రెగ్యులర్ మరియు గెస్ట్ లెక్చరర్ల మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఒక సమైక్యవేదిక ఏర్పాటు చేసుకోవాలని అన్ని క్యాడర్ ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులు గా డాక్టర్ డి.శ్రీను వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతం లో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల. ఐక్యవేదికకు(ఏ.పీ.జె.ఏ.సి) చైర్మన్ గా ఎన్నో ప్రయోజనకరమైన ఉత్తర్వులను సాధించారన్నారు. సమైక్యాంధ్ర ఉద్యమ శంఖారావాన్ని ఢిల్లీ వరకు తీసుకువెళ్లి మన ఆత్మాభిమానానికి ప్రతీక గాఅశోక్ బాబు నిలబడ్డారన్నారు..ఎంతో అనుభవం అశోక్ బాబు ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అండగా ఉండడం మంచి పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర రావు వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల బాధ్యులు వివిధ మండలాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోలాహలంగా దేవాంగ కార్తిక వన సమారాధన



పెడన,నవంబర్ 26 (వార్తాప్రభ) : దేవాంగ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవాంగ కార్తికవన సమారాధన మరియు దేవాంగ సమ్మేళనం పెడన మార్కెట్ యార్డ్ లో మంగళవారం కొలహాలంగా జరిగింది. ఇనుమర్తి శ్రీను సీతామహాలక్ష్మి దంపతుల పూజ తో మొదలైన ఈ కార్యక్రమం లో ఈనెల 8వ తారీఖు నాడు జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకాలు సాధించిన దేవాంగ యువ క్రీడాకారులకు మరియు ట్రైనర్ పుచ్చల వీరకోట సుబ్రహ్మణ్యానికి దేవాంగ ప్రముఖులు చే సన్మాన చేసి మూమెంటోను అందించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ దేవాంగ కుల అభివృద్ధి కోసం ప్రతి నాయకులు చిత్తశుద్ధిగా రాజకీయాలకతీతంగా పోరాటాలు చేయాలని దేవాంగ కుల ఉనికిని రాష్ట్ర మొత్తమ్ వినిపించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ మేరకు పెడన దేవాంగ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. వార్త తరుణ్, నార్ని శివ కుమార్ పేరిశెట్టి రోహిత్ బుసం నాగేందర్ ఉమ్మిటి గణేష్, పేరిశెట్టి కార్తీక్ క్రీడాకారులకు సన్మానం ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు మహిళలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విరివిరిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన హౌసింగ్ గేమ్ లో మొదటి రౌండ్ విజేతలు కటకం వంశీకృష్ణ, రెండవ రౌండ్ విజేత పిచ్చుక సుబ్రమణ్యం రెండవ విజేత ఉట్ల అనురాధ మూడవ రౌండ్ మొదటి విజేత ఊటుకూరి కోట సుబ్బారావు రెండో విజేత కుర్మా సుజాత మ్యూజికల్ చైర్స్ విజేతలు మొదటి విజేత కట్ట జ్యోతి రెండవ విజేత ఉమ్మిటి పద్మ కారుపర్తి శ్రావణి లక్కీ డ్రాలో విజేతలు మొదటి విజేత కుర్మా ఉషాకుమారి రెండవ విజేత టి.ఉమాదేవి మూడో విజేత పుచ్చల సుబ్రమణ్యం ఈ విజేతలందరికీ మంచి బహుమతులను దేవాంగ యూత్ అందజేశారు. ఈ సందర్భంగా దేవాంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాంగ ప్రముఖులు పెడన మున్సిపల్ చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ బండారు ఆనందప్రసాద్ మాజీ కౌన్సిలర్ బుసం ఆనందరావు ప్రముఖ కలంకారి వ్యాపారస్తులు మెట్ల దుర్గా నాగేశ్వరరావు కట్టా నిర్మల్ కుమార్ బళ్లప్రసాద్ డాక్టర్ యక్కల అశోక్ కుమార్ పేరిశెట్టి సుబ్రహ్మణ్యం లైబ్రేరియన్ అధ్యాపకులు పేరిశెట్టి నాగ రవి దైవపు రంగా దేవాంగ యూత్ సభ్యులు ఊటుకూరి సుధీర్ కుమార్ పుచ్చల సుబ్రమణ్యం కటకం నాగ కుమార్ కొసనం భార్గవ్ కటకం సుబ్బారావు బట్ట దుర్గాశంకర్ పింజల రవీంద్ర యక్కల బసవ యర్ర నేత్రనంద్ బల్ల దుర్గాశంకర్ ఉట్ల హరిప్రసాద్ కారుపర్తి రాము దైవపు సాయి వినయ్ నక్కిన ఉమా ఇనుమర్తి శీను తదితరులు పాల్గొన్నారు.

## మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్



కాకినాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) : అందరికీ ఆదర్శ ప్రాయమైన, మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని ఎమ్. ఎస్.ఎన్ చారిటిస్ చైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్ అన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్.ఎస్.ఎన్ చారిటిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు మాదిరి పార్లమెంటు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం. ఎస్.ఎన్.చారిటీసు ఛైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికిని ఆదర్శప్రాయు డన్నారు. ఎస్.ఎన్ చారిటీసు సహాయక కమీషనర్ కార్యనిర్వహణాధికారిణి కె.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువులో ప్రతిభను చూపాలని పిలుపునిచ్చారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సి. హెచ్. శ్రీహరిరావు నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు అధికార, ప్రతిపక్ష సభ్యులుగా వారి వారి పాత్రలలో చక్కగా జీవించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం,ఉపాధ్యాయులు ఎమ్. వి.ఎస్ రామకృష్ణ, సి.హెచ్ శ్రీహరిరావు నాయుడు, బి. శ్రీరామ్మూర్తి, బి. లక్ష్మి, జి.శ్రీనివాస్, పి.ధనలక్ష్మి,కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలోఉచిత కుట్టు మిషన్ కేంద్రం




హనుమాన్ జంక్షన్,నవంబర్ 26 (వార్తాప్రభ) : నారి శక్తి అనే నినాదంతో మమతల పందిరి సేవాసమితి వారి మండల స్థాయి ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఏర్పాటు బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం వీరవల్లి గ్రామం లో మహిళా మండలి భవనము నందు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను గ్రామ సర్పంచ్ పిల్ల అనిత రామారావు మహిళా మండలి సభ్యురాలు గుండపనేని వాణి చేతుల మీదగా ప్రారంభించడం జరిగినది . గుండపనేని ఉమావర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మమతల పందిరి సేవాసమితి సభ్యులను కొనియాడారు. వీరవల్లి సొసైటీ మాజీ అధ్యక్షుడు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ మాట్లాడుతూ ఫేస్ బుక్ గ్రూప్ ను పెట్టి తర్వాత దానిని సేవా సమితిగా మార్చి ఇటువంటి మంచి కార్యక్రమం చేస్తున్నందుకు మమతల పందిరి సభ్యులను అభినందించారు. వీరవల్లి గ్రామంలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు మమతల పందిరి అధ్యక్షులు లంకరమేష్ మరియు రాయి గోపాలకృష్ణ అలాగే మమతల పందిరి అడ్మిన్ టీంను సభ్యులను అభినందించారు. మమతల పందిరి సభ్యులు పి ఎల్ మూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఇంతమంది శిక్షణా కార్యక్రమానికి రావడం గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపినారు. మమతల పందిరి లోకల్ టీం ఆర్గనైజర్ రాయి గోపాలకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళా మణులకు చేయూతనివ్వడం కోసం ఈ శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మండల స్థాయిలో 172 అప్లికేషన్ లు రాగా వాటిలో 50 నుంచి 60 మందిని సెలెక్ట్ చేసుకుని మొదట విడతగ వారికి మూడు నెలల్లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లంక అజయ్ కుమార్ కోడేబోయిన బాబీ , వడ్లమూడి రమేష్, బుగ్గ శివకుమార్, కలపాల నాని, కలపాల రాజబాబు ,మోర్ల ఆంజనేయులు ,మహిళా మండలి సభ్యులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు. మమతల పందిరి సేవా సమితి సెక్రటరీ పునుకొల్లు తేజ,లంక వర్షిణి, మండాది రవీంద్ర, చెరుకుమల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వం - బండే శ్రీనివాస్ రావు



కోడూరు,నవంబర్ 26 (వార్తాప్రభ) : అభివృద్ధికి చిరునామా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రం అనేక విధాలుగా అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజల అవసరాల దృష్ట్యా ముందుగా రోడ్ల నిర్మాణం చేపట్టారని వారు తీసుకున్న నిర్ణయంతో పల్లెల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం ఒక పండగ వాతావరణం లో జరుగుతుందని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి సభ్యుడు బండే శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు యర్రరెడ్డి వారిపాలెం 14వ వార్డు లో మంజూరైన సిమెంటు రోడ్డును కూటమి నాయకులు మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీకృష్ణ, మేడా శివాజీ జనసేన నాయకులు ఉల్లి శేషగిరి బచ్చు వెంకటేష్ ,దామెర్ల నారాయణ, బచ్చు పూర్ణచంద్రరావు బడే సాయి, చింతల రమేష్, మహమ్మద్ ఇమ్రాన్, బొడ్డు వెంకన్న ,అప్పికట్ల వినోద్ ,బడే కృష్ణ ,ఆరవ నరసింహారావు, బొప్పన వేణుగోపాలస్వామి, అప్పికట్ల ప్రసాద్, తుంగల రాజేష్, బండే వెంకటేశ్వరరావు మరియు పంచాయితీ రాజ్ అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అన్ని మతాల వారికి పవిత్రమైనది మన రాజ్యాంగం

- గత ప్రభుత్వం రాజ్యాంగాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసారు
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గంగిరాల సౌమ్య



నందిగామ,నవంబర్ 26 (వార్తాప్రభ) : భారత రాజ్యాంగం అన్ని మతాల వారికి అన్ని ప్రాంతాల వారికి పవిత్రమైనదని ప్రభుత్వ విప్,స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, రిపబ్లిక్ డే వేడుకలతో పాటు రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా ఘనంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం రాజ్యాంగాన్ని చేతుల్లో తీసుకొని ప్రాథమిక హక్కులను కాలరాసారని ఆమె విమర్శించారు.చిన్న పిల్లలకు కూడా రాజ్యాంగం పట్ల అవగాహన కలిగే విధంగా అధ్యాపకులు బోధించాలని సౌమ్య కోరారు.

## మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు నసీర్ ఖాన్ మృతి



పెడన,నవంబర్ 26 (వార్తాప్రభ) : పెడన మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు జామియా మసీదు ప్రధాన కార్యదర్శి నసీర్ ఖాన్ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్నారు. కుటుంబ సభ్యులు సాయంత్రం ఆయన అంత్యక్రియలు పూర్తి చేశారు. నసీర్ ఖాన్ మృతి పట్ల మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ సంతాపం తెలిపారు.

## పోలీస్ స్టేషన్ లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి**



కోడూరు,నవంబర్ 26 (వార్తాప్రభ) : భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కోడూరు ఎస్సై చాణక్య పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. 2015 సంవత్సరం నుండి ప్రతి ఏడాది నవంబర్ 26వ భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలతో కిటకిటలాడిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం





హనుమాన్ జంక్షన్, నవంబర్ 26 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో మంగళవారం ఉదయం సామూహిక రమా సహిత సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు గత మూడు సంవత్సరాలుగా భక్తులకు ఉచితంగా పూజా సామాగ్రి అందించి భక్తి భావం పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా కాకాని బాబు అరుణ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో దేవాలయ ట్రస్టీ గా నియమితులైనప్పటి నుండి గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రం రోజున కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే సత్యన్నారాయణ స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ప్రతినెల వ్రతాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వామి వారి ఆశీస్సులు ఉన్న కారణంగా సామూహిక వ్రతాలు చేయించగలుగుతున్నా మని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రతి నెల వ్రతాలు ప్రతి నెల తమ స్వంత ఖర్చులతో చేస్తున్నట్లు కాకాని బాబు అరుణ దంపతులు తెలిపారు. అన్నవరం స్వామి వారి వ్రతాలు అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం లో నిర్వహించే విధంగా వ్రతాలను దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామా చార్యులు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో 150 మంది భక్తులు వ్రతాల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికీ స్వామి వారి పూజా సామాగ్రి అందించటం తో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రేమల్లె హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవం



హనుమాన్ జంక్షన్,నవంబర్ 26 (వార్తాప్రభ) : రాజ్యాంగ దినోత్సవ వేడుకలు కృష్ణా జిల్లా బాపులపాడు మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు రాజ్యాంగ ప్రవేశిక విద్యార్థినీ విద్యార్థులుచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 బట్టు సురేష్ కుమార్ హాజరై విద్యార్థులకురాజ్యాంగ దినోత్సవం యొక్క ఆవశ్యకతను వివరించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వెలమర్తి రవిబాబు రాజ్యాంగం లక్ష్యాలను విద్యార్థులకు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు కే వెంకట కుమారి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు పరస రాజేష్, జై పద్మ, నందిగం సువర్చలాదేవి, డివి పార్థసారాధి,మరియు వ్యాయామ ఉపాధ్యాయులు డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దస్త్రాల పరిష్కారంలో అలసత్వం వద్దు

- ప్రజాప్రయోజనాలతో ముడిపడిన దస్త్రాలను త్వరితగతిన పరిష్కరించండి
- నిబద్ధతతో, జవాబుదారీతనంతో పనిచేస్తూ ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** దస్త్రాల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా, నిబద్ధతతో, జవాబుదారీతనంతో సేవలందించాలని ముఖ్యంగా ప్రజాప్రయోజనాలతో ముడిపడిన దస్త్రాలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహంతో కలిసి కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన దస్త్రాలను సత్వరం పరిష్కరించాలని.. అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలన్నారు. ఫైళ్ల పరిష్కారంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని.. తన పరిధి లోని అంశాలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని.. ఒకవేళ ఏవైనా అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటే వెంటనే ఆ పని చేయనున్నట్లు వివరించారు. ఈ విషయంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. వివిధ ప్రగతి సూచికల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా కీలక జిల్లా అని వివిధ రాష్ట్రస్థాయి కార్యక్రమాలు ఇక్కడ జరుగుతుంటాయని.. ఒకవైపు వీటిని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములవుతూనే మరోవైపు రోజువారీ అధికారిక విధుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

- సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత





**విజయవాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీకని సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత రాజ్యాంగం అమల్లో ఉండి నేటికి 75 సంవత్సరాల అయ్యిందన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలకు మన రాజ్యాంగం దిక్సూచి గా నిలుస్తుందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల పునాదులపై రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ చారిత్రాత్మక ఘటనలో ఉద్యోగులుగా మనం ఇందులో భాగస్వామ్యం కావడం మనందరికీ గర్వకారణమన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగానికి రూపకల్పన జరిగిందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని అన్నారు. ప్రాముఖ్యత గల రాజ్యాంగ దినోత్సవాన్ని భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి. పూర్ణ చంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం. భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జీవీ ప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జీ. రమణయ్య, అధికారులు, ఆఫీసు సిబ్బంది, తదితరలు పాల్గొన్నారు.

# కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్ బీసీ నేతలు చిరు సన్మానం

- సన్మానించిన బీసీ నాయకులు సందన వేణి మహేందర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,నవంబర్ 26 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజ్ యాదవ్ ని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మినిస్టర్ శ్రీధర్ బాబు ఆదర్శనగర్ న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్ సాధనవేణి మహేందర్ యాదవ్, పల్లగొర్ల మోదీ రాందేవ్, (బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు), ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ పాక స్వామి యాదవ్, ఎడ్ల మహాలింగం యాదవ్, మణికంఠ గౌడ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీల పట్ల అన్యాయం జరుగుతుందని అన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రావలసిన వాటా విద్యా ఉద్యోగం రాజకీయ రంగాల్లో తెలంగాణ లో కర్ణాటక మరియు భారతదేశ వ్యాప్తంగా జనాభా దామాషా పద్ధతిని విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వాటా కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనుకబడిన అణగారిన వర్గాల వారు పోరాడుతున్నారన్నారు. బీసీ హక్కులు కాపాడటానికి కేంద్రంలో ఉన్న బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. భారతదేశ వ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఇంకా అణగారిన వర్గాలకు సరైన వాటా కోసం పోరాడాలని నాగరాజు కి విన్నవించారు. వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ తమ కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్టీ మరియు మైనార్టీలకు వెనుకబడిన అన్ని వర్గాలకు రాహుల్ గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగణన జనగణన చేపట్టి అన్ని వర్గాలకు రాజకీయం విద్యా ఉద్యోగ రంగాల్లో వాటా ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. త్వరలో జరగబోయే సర్పంచి, జెడ్పిటిసి ఎలక్షన్లలో బీసీలకు మరియు అన్ని కులాల వారికి దామాషా పద్ధతి తో వాట కల్పించే విధంగా మేము కూడా ప్రభుత్వాన్ని అడిగి అన్ని ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం అధ్యక్షులు మధు యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, మైనార్టీ సంఘం ముస్తఫా, అశోక్ ముదిరాజ్, రజక సంఘం కృష్ణ, కుమ్మరి సంఘం దేవేందర్, మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు ప్రత్యక్ష దైవంగా చిరస్థాయిగా భారతరత్న అంబేద్కర్ నిలిచి ఉంటారు : ఎమ్మెల్యే వెనిగంట్ల రాము

- గుడివాడ టిడిపికి కార్యాలయంలో 75వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**కూటమి పార్టీల నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము..**



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** బడుగు బలహీన.. అణగారిన వర్గాలతో పాటుగా అగ్రకులాలల్లోని పేదలకు సైతం నేటి సమాజంలో నిజమైన దేవుడుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచి ఉంటారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డు లోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో 75వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ కరదీపికను చేత పట్టుకున్న ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు. ప్రపంచ దేశాలలో అనేక చోట్ల అస్థిరత జరుగుతున్న నేటి సమయంలో.. భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారత దేశం స్థిరంగా ముందుకు సాగుతుందంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమేనన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగ, రాజ్యాంగ హక్కులను ప్రజలందరికీ సమానంగా అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, అంబేద్కర్ కలగన్న భారతావని రూపకల్పనలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్కాకర రావు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, అల్లాడ శ్రీనివాస్, గోపాలకృష్ణ మరియు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కక్ష సాధింపులు, కుట్రలుమాని, రాజ్యాంగం ప్రకారం పాలన చేయాలి : వైసిపి నాయకులు



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక భయ్యా వారి వీధిలోని వైసిపి నాయకులు మండలి హనుమంతరావు కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, గుడివాడ ఆధ్వర్యంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వెంపటి సైమన్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి పార్టీ నేతలతో కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ నేడు దేశంలోని 150కోట్ల మంది భారతీయులు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నారంటే అది రాజ్యాంగం కల్పించిన హక్కుల ఫలితమేనన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కులను కాలరాసేలా పాలన చేయడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కక్ష సాధింపులు, కుట్రలు మాని రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు పాలన చేయాలని వైసిపి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, తాళ్లూరి ప్రశాంత్, జర్మియ, గేదెల సత్యనారాయణ, పుల్లేటికుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం గుడివాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 వసంతాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవం జరుపుకుంటున్న సమయంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి గద్దె పుష్ప రాణి అధ్యక్షత సిబ్బంది అందరితో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడమైనది. సదరు కార్యక్రమము నకు ఎంపిడిఓ బి. వై. విష్ణు ప్రసాద్, ఈ.ఓ. (పిఆర్ & ఆర్డి) శ్రీ జి. శ్రీనివాస రావు, ఏపిఎం, వెలుగు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.
–గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :



గుడివాడ పట్టణం లోవేంచేసి ఉన్న శ్రీ దేవరకొండ నాగన్న గారి బ్రాహ్మణ అన్నదాన సత్రం నందు ఈరోజు కార్తీకమాస బహుళ ఏకాదశి సందర్భంగా శ్రీ దేవరకొండ నాగన్న గారి వర్ధంతి సందర్భంగా.. మంగళవారం పేద బ్రాహ్మణులకు వస్త్రములు అన్న ప్రసాదం.. అలాగే పేదలకు అన్న ప్రసాదము ఏర్పాటు చేసినట్లు సత్రం కార్యనిర్వహణాధి కందుల వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
–గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :

# వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడివాడ వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్.ఎస్.ఎస్ ఛైర్మన్ డా. ఎస్.హెచ్. ప్రసాదరావు ఆధ్వర్యంలో కళాశాల లోని బీ.టెక్, ఎమ్.బి.ఏ మరియు డిప్లమా విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపాల్ భారత రాజ్యాంగ నిర్మాణంలో డా॥ భీమ్ రావ్ అంబేద్కర్ గారి విశిష్ట పాత్రను మరియు రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిపారు. మన దేశంలో ఏటా నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1949 లో ఇదే రోజున భారత రాజ్యాంగానికి రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. తర్వాత 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. నేటితో 75 ఏళ్ళు పూర్తయ్యింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రతిజ్ఞ చేసి భారత రాజ్యాంగ నిర్మాత మరియు రూపకర్త డా॥ బీ.ఆర్ అంబేద్కర్ కు జేజేలు పలికారు. ఈ వేడుకలో భాగంగా మురగప్ప గ్రూప్ ఆంధ్ర రాష్ట్ర ఆపరేషన్ హెడ్ ఎమ్.శ్రీకాంత్ విద్యార్థులకు మోటివేషనల్ సెషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండ రామయ్య, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, డీన్స్, విభాగాధిపతులు, కార్యక్రమ సమన్వయకర్తలు శ్రీమతి సానంపూడి కళ్యాణి మరియు సుష్మిత, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. దిలీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 75వ భారతరాజ్యాంగ దినోత్సవ వేడుకలు..



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో 75వ భారతరాజ్యాంగ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ కె.ఎస్.అప్పారావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు రాజ్యాంగముతో ముడిపడి ఉందని రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవలసిన భాధ్యత దేశ పౌరులందరి మీద ఉందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసాపత్రాలను బహుమతులుగ అందించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, చరిత్ర అధ్యాపకురాలు శ్రీమతి ఎన్.నాగలక్ష్మి, రాజనీతిశాస్త్రం అధ్యాపకురాలు కుమారి ఎ.సునీత మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుఫాను వేళ రైతులకు భరోసా కల్పించేలా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి : ఎమ్మెల్యే రాము

- వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము.. కోతలు కోసిన రైతులకు సంచుల కొరత లేకుండా చూడాలంటూ ఆదేశాలు..



**గుడివాడ,నవంబర్ 26 (వార్తాప్రభ) :** తుఫాను వేళ రైతాంగం అప్రమత్తంగా ఉండాలని.. గ్రామాల్లోని రైతన్నలకు అధికార యంత్రాంగం ముందస్తు సహాయ చర్యలు అందించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో.. వ్యవసాయ శాఖ.. రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే రాము మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఏ మేరకు కోతలు జరిగాయి.. కల్లాల్లో ఎంత ధాన్యం ఉంది అన్న వివరాలను అధికారులను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. తుఫాను ప్రభావంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. కోతలు కోసం రైతులకు సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం తుఫాను ప్రభావం ఉన్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా గ్రామాల్లోని రైతుల వద్దకు వెళ్లి వారికి అవసరమైన సహాయ కార్యక్రమాలు అందించాలన్నారు. తుఫాను ప్రభావంతో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుడివాడ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, సివిల్ సప్లై డిటీ కిరణ్, వ్యవసాయ శాఖ ఏడీ రమాదేవి, ఏవోలు అనంతలక్ష్మి, సునీల్, పలువురు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధి కోసం పనులు కొనసాగించడమే ఉపాధి హామీ ముఖ్య ఉద్దేశం- ఇజిఎస్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్

- ఉద్యాన పంటల పై దృష్టి సారించాలి -డ్వామా పిడి రాము
- చెవుటూరులో అమృత్ సరోవర్ వద్ద రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**జి.కొండూరు,నవంబర్ 26 (వార్తాప్రభ) :** జీవనోపాధి కోసం పనులు కొనసాగించడమే ఉపాధి హామీ ముఖ్య ఉద్దేశం అని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇజిఎస్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామ శివారు అమృత్ సరోవర్ ట్యాంక్ వద్ద మంగళ వారం ఎంపిడివొ రామకృష్ణా నాయక్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఇజిఎస్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ,డ్వామా పిడి రాము, ఎంపీడీవో బి వి రామకృష్ణా నాయక్, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, మైలవరం ఇంచార్జ్ నాగమల్లేశ్వరరావు, ఇంచార్జ్ ఏ పి డి వెంకటేశ్వరరావు లతో కలిసి డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో షణ్ముఖ్ కుమార్ మాట్లాడుతూ రోడ్లు మీద పోతుంటే ప్రజలకు ఇబ్బంది ఉండకూడ దనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఉపాధి హామీ పథకంలో నిధుల కొరత లేదని పనులు పూర్తయిన తర్వాత పేమెంట్స్ ఇవ్వాల ని అధికారులకు సూచించారు. వేసీకర్స్, రైతులకు ఎటువంటి తోడ్పాటు కావాల న్నా గ్రామసభల ద్వారా తీర్మానం చేసి పనులు కల్పించాలన్నారు.వీరంతా స్వయం సమృద్ధి సాధించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రతిగతిన పూర్తి చేయాలన్నా రు. ఎన్టీఆర్ జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాము మాట్లాడుతూ ఉద్యాన పంటల పై దృష్టి సారించి గ్రామానికి ఆదాయాన్నిచ్చే పంటలు పండించాల న్నారు.ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నా యని తెలియజేశారు.ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ మండలంలో 41 సిసి రోడ్లు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయని, వీటిలో 17రోడ్లు పూర్తి కాగా, మరో 34 రోడ్లు నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయ న్నారు.సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ సిహెచ్. సాంబశివరావు,ఏపివొ ప్రమీల, ప్లాంటేషన్ సూపర్వైజర్ ఎస్. కాంతయ్య,గ్రామ సచివాలయం సిబ్బంది,ఏఎన్ఎం,టి ఏ లు, ఎఫ్ఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు.


## పేరు మార్చుకొనడమైనది

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ మండలం, కృష్ణలంక రాణిగారితోట, చలసాని నగర్, డోర్ నెం. 41-29/5-47/2 రు కాపురస్తురాలు నాగళ్ళ పావని, భర్త : నాగళ్ళ ఫణీంద్ర రాజు అను నేను తెలియజేయునది ఏమనగా.. నా పేరును కేతరాజు రాజ్యలక్ష్మి, D/o.ఉపేంద్రరాజుగా మార్చుకోవడమైనదని యావన్మంది ప్రజానీకానికి తెలియజేయుచున్నాను. కావున ఇప్పటి నుండి నన్ను కేతరాజు రాజ్యలక్ష్మి, D/o. ఉపేంద్రరాజుగా గుర్తించగలరు.

ఇట్లు
కేతరాజు రాజ్యలక్ష్మి, D/o. ఉపేంద్రరాజు



## దస్తావేజులు పోయినవి

విజయవాడ అర్బన్, పాతరాజరాజేశ్వరిపేట, జె.పి. అపార్టుమెంటు, సి-2 బ్లాక్, ఫ్లాటు నెం.130 కాపురస్తురాలు (లేటు) వడ్లమూడి వెంకట సత్యనారాయణ గారి భార్య వడ్లమూడి వెంకట లక్ష్మి సరోజదేవి అను నేను మరియు నా భర్తగారి పేరిట విజయవాడ జిల్లారిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, దస్తావేజు నెం.6590/2022రుగా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజును మా యాక్టివా బండి (నెం.ఎపి39సిక్యూ 4338)లో ఉంచగా, బుడమేరు వరద ఎక్కువగా రావడం వలన బండిలో ఉంచిన ఒరిజినల్ దస్తావేజు పదిరోజులపాటు పూర్తిగా నానిపోయి, పాడైపోయినదని తెలియజేయుచూ, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయు చున్నాను.

సెల్ నెం.9391839379


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188